www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
# తెలంగాణ జిల్లాలు
మంగళవారం 2, సెప్టెంబర్ 2025 పేజీలు 4



## రాజమహల్ గణనాథుడికి
# భక్తుల తాకిడి

- నిత్య హెూమాలు, అభిషేకాలు, పూజలతో అలరారుతున్న మహాగణపతి
- ప్రతిరోజు 5వేల పైచిలుకు దర్శనాలు చేసుకుంటున్న భక్తులు
- నిత్యం క్వింటాలున్నర బియ్యంతో ప్రసాద వితరణ

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:** వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజ మహల్ (పాలిటెక్నిక్ కళాశాల) ఎదుట ప్రతిష్టించిన మహాగణపతికి భక్తుల తాకిడి నెలకొంది. జిల్లా కేంద్రం నడిబొడ్డున ప్రజల రద్దీ అధికంగా ఉండే ప్రాంగణంలో పట్టణ కమిటీ మహాగణపతి పేరిట నిర్వాహకులు నూతనంగా గణపతి మండపాన్ని ప్రతిష్టించారు. పట్టణ చరిత్రలో లేని విధంగా ఈసారి భారీ వినాయకుడిని ప్రతిష్టించడంతో నిత్యం సుమారు 5వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు. పూజకు వచ్చే భక్తులకు మండప నిర్వాహకులు హెూమ ద్రవ్యాలు, పూజా సామాగ్రి సమ కూరుస్తున్నారు. నిత్య హెూమం, అభిషేకం, పూజల అనంతరం సుమారు క్వింటాలున్నర బియ్యంతో వండిన పులిహెూర ప్రసాదాన్ని భ క్తులకు వితరణ చేస్తున్నారు. నిత్య పూజ కార్యక్రమానికి సుప్రసిద్ధ వేద పండితులు ఓరు గంటి శాంతి కృష్ణ శర్మ శాస్త్రోక్తంగా పూజలు చేస్తున్నారు. ఉదయం ప్రాతకాల పూజ, గణ పతికి మహా పూజ, పంచామృత అభిషేకం, అర్చన, అలంకరణ, లక్ష్మీ గణపతి హెూమం, పూర్వక గణపతి మూలమంత్ర సంపుటి, రుద్ర పాశుపద హెూమం, నవగ్రహ హెూమం అనంతరం మాధ్యానిక పూజ, మంగళ హారతి, ఆశీర్వచనం తర్వాత భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేస్తున్నారు. ప్రతినిత్యం ఉదయం పూట హెూమం, అభిషేకం, పూజలు చేయడంతో పాటు సాయంత్రం వేళ స్వామివారికి అభిషేకం ప్రత్యేక పూజలు చేస్తుండడంతో భక్తులు, యువతి యువకులు అధిక సంఖ్యలో తరలివచ్చి భక్తి పారవశ్యంతో మునిగిపోతున్నారు. ప్రతిరోజు పూజా కార్యక్రమాలను దగ్గరుండి చూసుకునే వారిలో ప్రధానంగా బోలంపల్లి నగేష్, గట్టు వెంకన్న, ఆర్ బి.రవి సాగర్, కమతం చెన్నయ్య, నరేష్, శ్రీకాంత్, శివ, దిలీప్, శశాంక్ ఉంటున్నారు.





## వినాయకుడికి
# ప్రత్యేక పూజలు
### టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి

**తొర్రూరు, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి/ ఓరుగంటి సైదులు)–సెప్టెంబరు 01:**

**ఘనంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి** అందరూ భక్తి భావం పెంపొందించుకోవాలని, ఆధ్యా త్మిక చింతన కలిగి ఉండాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేంద ర్ రెడ్డి అన్నారు. తొర్రూరు పట్టణంలోని 2,14,15వ వార్డులతో పాటు మండలంలోని వెంకటాపురం, హరిపి రాల, పోలేపల్లి, మడిపల్లి, కంటయపాలెం గ్రామాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజ లు నిర్వహించారు. 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డి మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. వినాయకునికి పూజలు చేయడం సంతోషంగా ఉందన్నారు.వినాయక చవితి పండగను ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు. ప్రజలందరూ గణేష్ పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకో వాలని కోరారు. జ్ఞానం, శ్రేయస్సు, అదృష్టా నికి స్వరూపుడుగా వినాయకుడిని కొలుస్తామ ని తెలిపారు. ఆయన ఆశీస్సులతో ఎలాంటి అడ్డంకులు లేకుండా వ్యక్తిగత, సామూహిక లక్ష్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. నూతన విశ్వాసం, సంకల్పంతో సరికొత్త ప్రారంభాలు నియోజకవర్గ సమగ్రాభివృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి శుభకార్యం మొదలు పెట్టేటపుడు ప్రథమ పూజలు అందుకునే వినాయకుడినే పూజిస్తామన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఫోన్ కోటి సోమేశ్వరరావు, పెదగా ని సోమయ్య, చాపల బాపురెడ్డి, జీనుగా సురేంద ర్ రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, చెవిటి సధాకర్, కందా డి అచ్చిరెడ్డి, వెంకటాచారి, అశోక్ రెడ్డి,తూనం శ్రావణ్ కుమార్, బిక్షం గౌడ్, దొంగరి రేవతి శంకర్, నల్లపు రాజు, వెంకన్న యాదవ్, బిజ్జాల అనిల్, రాజేష్ యాద వ్, ప్రవీణ్ యాదవ్, వెలుగు మహేశ్వరి పాల్గొన్నారు.



## తైలం.. పైలమే!

- చనిపోయాడని పడుకోబెట్టి దండలు వేసి రోధించిన కుటుంబీకులు
- ఎదపై పచ్చబొట్టు పొడిపించుకున్న అభిమాని రాకతో కదలిక
- ఆసుపత్రికి తరలించగా కోలుకున్న తైలం రమేష్



2





ఖిల్లా ఘనపురంలో కౌలు రైతు
## ఆత్మహత్యాయత్నం

2

# ప్రధాని తల్లిపై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు సరికావు

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

దేశ ప్రధాని నరేంద్ర మోడీ తల్లిపై కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికావని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు అన్నారు. బిజెపి వనపర్తి మండల అధ్యక్షులు సంద వెంకటేష్ నేతృత్వంలో సోమవారం చిమనగుంటపల్లిలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2029 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు బంగాళాఖాతంలో కలిపేస్తారని అన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీల సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ కేవలం మూడు రాష్ట్రాలకు పరిమితమై పతనానికి కూతవేటు దూరంలో ఉందని ఆరోపించారు. నరేంద్ర మోడీని ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక ఆయన మాతృమూర్తి పై లేనిపోని ఆరోపణలు చేస్తూ దేశ ప్రతిష్టను అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. 2023 పార్లమెంటు ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందంటూ కొత్త నాటకానికి తెర తీసి బీహార్లో పాదయాత్ర చేస్తూ మోడీ మాతృమూర్తి పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో వాకిటి సుదర్శన్ పోతు శ్రీనివాసులు వాకిటి నీలేందర్ లక్ష్మీకాంతరెడ్డి జైపాల్ రెడ్డి చిన్నయ్య యాదవ్ అంజి కుమార్ కార్తీక్ అనిల్ శివ కరుణాకర్ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



# ఖిల్లా ఘనపురంలో కౌలు రైతు ఆత్మహత్యాయత్నం

**-యూరియా కోసం సింగిల్ విండో భవనం నుంచి దూకేందుకు ప్రయత్నం.**

**-అడ్డుకుని ప్రాణాలు కాపాడిన పోలీసులు.**

**-ఊపిరి పీల్చుకున్న రైతులు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లాలోని ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలో సోమవారం యూరియా కోసం ఓ రైతు సింగిల్ విండో భవనం ఎక్కి ఆత్మహత్యాయత్నం చేశాడు. మండల కేంద్రానికి చెందిన కౌలు రైతు బిక్కి కేశవులు 5 ఎకరాలలో వరి సాగు చేశాడు. వరి నాటిన నాటి నుంచి యూరియా దొరకడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశాడు. సింగిల్ విండో కార్యాలయంలో యూరియా సరఫరా చేస్తున్నారనే విషయాన్ని తెలుసుకొని తోటి రైతులతో కలిసి కార్యాలయానికి వెళ్ళగా అక్కడికి తరలివచ్చిన రైతులకు సరిపడే యూరియా లేకపోవడంతో ఈసారి కూడా తనకు యూరియా దక్కదనే ఆలోచనతో భవనం పైకి ఎక్కి దూకుతానంటూ అరవడంతో కింద ఉన్న రైతులు పైకి చూసి ఒక్క సారిగా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. దూక వద్దు అంటూ గట్టిగా కేకలు వేయడంతో కౌలు రైతు కాస్త దిక్కుతోచని స్థితిలో ఉండడంతో అప్పటికే సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు చాకచక్యంగా ఆయన కంటపడకుండా పైకి ఎక్కి ఒక్కసారిగా అతన్ని పట్టుకొని ఒప్పించి కిందకు దింపారు. నీకు అవసరమైన యూరియా ఇప్పిస్తామని హామీ ఇవ్వడంతో రైతు శాంతించారు. ఇది ఇలా ఉండగా బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాళ్ల కృష్ణయ్య మాట్లాడుతూ ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడంతోనే రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని విమర్శించారు. రైతులు వేసుకున్న పంటలకు యూరియా వేయకపోతే సరైన దిగుబడి రాదనే ఆవేదనతోనే బిక్కి కేశవులు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడని తెలిపారు. ప్రభుత్వం దగ్గర యూరియా ఉందని మేకపోతు గంభీర్యాలు పలుకుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే యూరియా కొరతను నివారించాలని కోరారు.





# లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 01

తొర్రూరు లయన్స్ క్లబ్ సేవతరుణి క్లబ్ అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సేవా కార్యక్రమాలను చేపట్టారు.

డిస్టిక్ క్యాబినెట్ మెంబర్ అండ్ సి డబ్ల్యూసి చైర్ పర్సన్ లయన్ డాక్టర్ ఎస్.నాగవాణి – మురళీకృష్ణ దంపతుల కుమారుడు అప్పలశెట్టి రుశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా వారి ఆర్థిక సహకారంతో స్వగ్రామమైన మాటేడులో ఎంపీపీ ఎస్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు (80 ) ప్లేట్లు,ఆశా వర్కర్స్ మరియు గ్రామ పంచాయతీ సిబ్బందులకు చీరలు పంపిణీ చేశారు.ఇనుగుర్తి గ్రామంలో కళ్యాణి – సురేష్ దంపతులకు ఒకే కాన్పులో ముగ్గురు పిల్లలు జన్మించడంతో వారికి తల్లిపాలు సరిపోకపోవడం వల్ల పాలపొడి డబ్బాలు కొనలేని స్థితిలో ఉన్న విషయం మీడియా ద్వారా తెలుసుకున్న నాగవాణి పాలపొడి డబ్బాలు, బియ్యం, బ్రెడ్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలలో లయన్ డాక్టర్ ఎస్. నాగవాణి, ఎంజిఎఫ్ లయన్ ఎ. మురళి కృష్ణ, మాటేడు గ్రామ పెద్దలు పినాకపాణి, పాఠశాల హెచ్ఎం ఉప్పలయ్య, సేవా తరుణి క్లబ్ ట్రెజరర్ లయన్ వేములు మంజుల, లయన్ ఉమా రెడ్డి, లయన్ సంధ్యారాణి, లయన్ వరలక్ష్మి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు రజనీ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# తైలం.. పైలమే..!





**-చనిపోయాడని పడుకోబెట్టి దండలు వేసి రోధించిన కుటుంబీకులు.**

**-ఎదపై పచ్చబొట్టు పొడిపించుకున్న అభిమాని రాకతో కదలిక.**

**-ఆసుపత్రికి తరలించగా కోలుకున్న తైలం రమేష్.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



చనిపోయాడనుకున్న వ్యక్తి లేచి కూర్చున్న సంఘటన వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. వనపర్తికి చెందిన తైలం రమేష్ తెలంగాణ ఉద్యమంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి పని చేశాడు. ఈ క్రమంలో నిరంజన్ రెడ్డికి వీరాభిమానిగా మారిన ఆయన తన ఎదపై నిరంజన్ రెడ్డి ఫోటో, పేరును పచ్చబొట్టుతో పొడిపించుకున్నాడు. జీవనోపాధి నిమిత్తం హైదరాబాదులో ఉండే రమేష్ వనపర్తి కి వచ్చి ఆదివారం ఉదయం అస్వస్థతకు గురయ్యాడు. ఉన్నట్టుండి ఉలుకు పలుకు లేకుండా పడి ఉండటంతో మరణించాడని కుటుంబీకులు భావించారు. రమేష్ చనిపోయాడని రోదనలు అంతిమ సంస్కారాలకు ఏర్పాట్లు కూడా చేశారు. ఇంటి గుమ్మంలో పడుకోబెట్టి పూలమాలలు వేశారు. రమేష్ చనిపోయాడని సమాచారం అందుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కడచూపు కోసం ఇంటికి వెళ్లి పూలమాల వేసేందుకు వంగడంతో రమేష్ శరీరంలో కదలిక ఉన్నట్లు గుర్తించారు. వెంటనే రమేష్.. రమేష్ అంటూ గట్టిగా పిలవడంతో మరింత కదిలాడు. దీంతో కుటుంబీకులు వెంటనే అతనికి తరలించగా మెరుగైన చికిత్స అనంతరం ఆయన కోలుకోవడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిపై అభిమానం నింపుకొని ఎదలో పచ్చబొట్టు పొడి పెంచుకోవడంతో సరిగ్గా అదే సమయానికి ఆయన రావడంతోటే చనిపోయాడు అనుకున్న వ్యక్తికి కదలిక రావడం బతికి బట్ట కట్టడం నిజమైన అభిమానానికి తార్కాణంగా చెప్పవచ్చు.

# పాటు కాల్వను పాడుచేసిన రైతు కొండారెడ్డిపై చర్యలు తీసుకోండి

**-ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన రైతు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

కొత్తకోట మండలం మిరాశిపల్లి గ్రామానికి చెందిన ఆదర్శ రైతు కొండారెడ్డి పాటు కాల్వను పాడు చేశారని అదే గ్రామానికి చెందిన రైతు జి. శ్రీనివాసులు సోమవారం ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభికి ఫిర్యాదు చేశారు. సర్వే నంబర్ 118/ఈ2, 118/ఆ2 లో 3 ఎకరాల 37 గుంటల భూమి ఉండగా 118/ఈ2లో బీమా పేస్ ప్యాకేజీ 15 లోని డిస్ట్రిబ్యూటర్ నెంబర్ 8, మెయిన్ కెనాల్ తో పాటు కాలువ ద్వారా తమ పొలానికి సాగునీరు సరఫరా అయ్యేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కానీ ఆదర్శ రైతు గిన్నె కొండారెడ్డి ఉద్దేశపూర్వకంగా పాటు కాలువను పూడ్చివేసి కాల్వపక్కల ప్రభుత్వం ఏర్పాటు చేసిన రహదారిపై కూడా రైతులు నడవకుండా అక్రమంగా, దౌర్జన్యంగా పెద్ద పెద్ద రాళ్లు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. తాను ప్రస్తుతం పోలీసు శాఖలో ఉద్యోగం చేస్తూ తమ స్వగ్రామంలో రైతుగా తమ వ్యవసాయ పొలంలో వరి పంట వేశానని పంటకు నీరు రాకుండా కాలువకు బండరాళ్లు వేసిన రైతు కొండారెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# బీసీ బిల్లు పాస్ అభినందనీయం

## సీఎం, ఎమ్మెల్యే ఫ్లెక్సీ లకు పాలాభిషేకం

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 01



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఎట్టకేలకు అసెంబ్లీ ఆమోదం తెలిపింది. పంచాయతీల్లో రిజర్వేషన్ పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేస్తూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం పట్ల ప్రజలు అభినందనీయం వ్యక్తపరిచారు. మండలంలోని అవుతాపురం గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇంచార్జి విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ.. బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రిజర్వేషన్ పై గత ప్రభుత్వం విధించిన పరిమితిని ఎత్తివేయడం చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్, మండల నాయకులు సీతారాం నాయక్, ఓరిగంటి సతీష్, దుంపల శ్యాం, తోటకూరి శ్రీనివాస్ బొమ్మరబోయిన రాజు, పొడిశెట్టి సైదులు, వేముల వెంకన్న, బీసు హరికృష్ణ, డాక్టర్ సంకెపల్లి రవీందర్ రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, దుంపల రామానుజ మెట్టు నగేష్, బోనగిరి లింగమూర్తి, ఆవుల మహేష్, రవి, ముత్తినేని లక్ష్మణ్, యాకసోమయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందిస్తాం

## మండల వ్యవసాయ అధికారి స్వామి నాయక్

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 01



వ్యవసాయ సాగు కోసం మండలంలోని రైతులకు సరిపడా యూరియా సరఫరా చేస్తామని మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్ సోమవారం వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ, నేడు చిన్నవంగర, పెద్దవంగర, పోచంపల్లి పీఏసీఎస్ కేంద్రాల్లో 30 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంటుందని, రైతులలో ఏ విధమైన ఆందోళన అవసరం లేదని తెలిపారు.

స్వామి నాయక్ చెప్పారు, క్రమంగా రైతులకు యూరియా సరఫరా కొనసాగించబడుతుంది. మోతాదుకు మించి యూరియా వినియోగించడం పంటకు నష్టం కలిగించవచ్చని, కానీ నానో యూరియా సదుపయోగంతో తక్కువ ఖర్చులో ఎక్కువ దిగుబడులు సాధించవచ్చని వివరించారు. యూరియా వినియోగం మొక్కల్లో పచ్చదనం, చురుకైన పెరుగుదల మరియు పంట అభివృద్ధికి కీలకమని అన్నారు. ఆయన రైతులను నానో యూరియా వినియోగాన్ని పెంచుకోవాలని ప్రోత్సహించారు.

## కాళేశ్వరం కమిషన్ సీబీఐకి అప్పగించడంపై బిఆర్ఎస్ నేతల ధర్నా

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 01

కాళేశ్వరం కమిషన్ సీబీఐకు అప్పగిస్తూ తీసుకున్న బిల్లుకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ నాయకులు పెద్దవంగర మండల కేంద్రంలో సోమవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ..కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఇరుకులో పెట్టే విధంగా కేసులు పెట్టడం అన్యాయమని, గత 10 సంవత్సరాలుగా కేసీఆర్ ప్రభుత్వం రైతులను రక్షించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల నాయకులు ఎన్ఆర్ఐ పాకనాటి సునీల్ రెడ్డి, శ్రీరాం సుధీర్, దుంపల సమ్మయ్య, చింతల భాస్కర్, దుంపల వేణు, వేముల రఘు, పసులేటి వెంకటరామయ్య, సల్దండి సుధాకర్, యూత్ %డ% సోషల్ మీడియా నాయకులు కాసాని హరీష్, ఎర్రసాని రాంమూర్తి, అనిల్, మహేష్, సతీష్, నవీన్, శేఖర్, భిక్షపతి, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మండల, గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సి పి ఎస్ రద్దు కోసం రాష్ట్రంలోని అన్ని సంఘాలు కలిసిరావడం శుభపరిణామం

అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ సెప్టెంబర్ 01

పెన్షన్ విద్రోహ దినం ను తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో జరిగిన భారీ సభలో సి పి ఎస్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సనాతన బాలస్వామి మాట్లాడుతూ.అన్ని ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు కలిసి సి పి ఎస్ రద్దు ఓ పి ఎస్ సాధన కు నడుం బిగించాయని దాదాపు లక్ష పైచిలుకు సి పి ఎస్ ఉద్యోగులు హైదరాబాద్ చేరుకొని రాష్ట్ర ప్రభుత్వ నికి స్పష్టమైన సంకేతాలను పంపి సి పి ఎస్ రద్దు దిశగా చర్యలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడక ముందు తన ఏజెండా లో సి పి ఎస్ రద్దు అంశాన్ని 61 వ ఎజెండా అంశంగా చేర్చిందని తక్షణమే ప్రభుత్వం తన మాటకు కట్టుబడి ఓ పి ఎస్ ను ఇవ్వాలని ఈ పెన్షన్ విద్రోహ దినం సి పి ఎస్ ఉద్యోగులకు మాగ్నకార్ట లాంటిదని, పెన్షన్ అనేది భిక్ష కాదు. ఉద్యోగుల హక్కు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ ఛైర్మెన్ వెంకటేశ్వర్లు అధ్యక్షతన షెర్పొద్దీన్ , అమరేందర్,లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, గోపాల్, మౌనిక తదితర నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యకర్తలు సమన్వయంతో ముందుకు రావాలి





## - మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు సెప్టెంబర్ 01

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ పిలుపునిచ్చారు. అవుతాపురం ఎంపీటీసీ క్లస్టర్ పరిధిలోని అవుతాపురం, ఉప్పరగూడెం గ్రామాల్లో ప్రధాన కార్యకర్తల సమావేశం గ్రామ పార్టీ అధ్యక్షుడు దుంపల ఉప్పలయ్య అధ్యక్షతన నిర్వహించారు.

సురేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతున్నదని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన చెప్పారు. అర్హులైన ప్రతి ప్రజకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కార్యకర్తలు కృషి చేయాలని, ఎవరు అధైర్యపడకూడదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ, నియోజకవర్గ అభివృద్ధి కోసం సమన్వయంతో పనిచేస్తున్నారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లోని గ్రూపులను వీడి, నాయకులు గెలుపు లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు.

సమావేశంలో ఏఎంసీ డైరెక్టర్ బానోత్ గోపాల్ నాయక్, మండల నాయకులు సీతారాం నాయక్, ఓరిగా0టి సతీష్, దుంపల శ్యాం, తోటకూరి శ్రీనివాస్, బొమ్మరబోయిన రాజు, పొడిశెట్టి సైదులు, వేముల వెంకన్న, బీసు హరికృష్ణ, డాక్టర్ సంకెపల్లి రవీందర్‌రెడ్డి, ముత్తినేని శ్రీనివాస్, దుంపల రామానుజ మెట్టు నగేష్ , గ్రామ యూత్ అధ్యక్షులు ముసుకు శోభన్, మహిళ అధ్యక్షురాలు ముసుకు అశ్విని, కవిత ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో పాడైన వాటికి త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

## -కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్ లో సీఎం రేవంత్ రెడ్డి.

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



భారీ వర్షాల వల్ల నష్టపోయిన రోడ్లు, విద్యుత్ , ఇరిగేషన్ కాలువలు, చెరువులు, మున్సిపాలిటీ తదితర శాఖలకు సంబంధించిన మరమ్మతు పనులు త్వరతగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

భారీ వర్షాలు, వరద సహాయంపై సోమవారం సెక్రటేరియట్ లో జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలు, సంబంధిత జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గత సంవత్సరం వరదల వల్ల జరిగిన నష్టం ఎంత, జాతీయ విపత్తు నిర్వహణకు నష్ట పరిహారం కోరుతూ ఎంత నిధులు అడిగాము, కేంద్రము నుంచి వచ్చిన పరిహారం ఎంత అనే వివరాలు ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావును అడిగి తెలుసుకున్నారు.

ఆయా జిల్లాలకు విపత్తు నిర్వహణ కింద మంజూరు చేసిన నిధులు మరమ్మతులకు ఖర్చు చేసిన వివరాలు యుటిలిజేషన్ సర్టిఫికెట్లు ప్రభుత్వానికి పంపించే బాధ్యత జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని సూచించారు.

ఇప్పుడు జరిగిన నష్టాలు సైతం మరమ్మతులు చేసి విపత్తు నిర్వహణ కింద ఖర్చు చూపించాలని చెప్పారు. వరదల వల్ల భారీగా నష్టం జరిగిన జిల్లాలకు తక్షణ సహాయం కింద రూ. 1500 కోట్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. జరిగిన డ్యామేజ్ లు యుద్ధప్రాతిపదికన రిపేర్లు చేయాలని సూచించారు.

ఆయా జిల్లాలలో జరిగిన నష్టాలను, పరిస్థితుల అవసరాలను గుర్తించి నిర్దేశిత నమూనాలో ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, వనపర్తి జిల్లా నుండి అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, అడిషనల్ ఎస్పీ వీరారెడ్డి, ఆర్డీఓ సుబ్రమణ్యం సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.